క్లుప్తంగా

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి


మాట్లాడుతున్న ఎస్‌ఐ రమేష్

ఇచ్ఛాపురం రూరల్: వినాయక మండపాల ఏర్పాటుకు విధిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని రూరల్ ఎస్‌ఐ వి.రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గణేష్ ప్రతిమల ఎత్తు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనానికి ఎంచుకున్న మార్గం, వాహనం వివరాలను ముందుగా తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం


టీచర్లను సత్కరిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకటరమణ, మొహీద్దీన్, అప్పలనాయుడు, వాసుదేవరావు, పద్మజ, శశిభూషణ్ గౌడ్‌లను శుక్రవారం ఘనంగా సత్కరించారు. జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ ఉపాధ్యాయుల సేవలు కొనియాడారు. ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక ప్రయోజనాలు


అవగాహన కల్పిస్తున్న ఏఓ నర్సింహమూర్తి

సోంపేట: వరిపైరుకు నత్రజనిని యూరియా రూపంలో కంటే పిచికారి చేస్తే అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. కర్తలిపాలెంలో శుక్రవారం నానో యూరియా పిచికారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైరు పెరుగుదలకు నత్రజని ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు గోకర్లకుమారి, రైతులు గార షణ్ముఖరావు, దుమ్ము ఢిల్లీరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం


మాట్లాడుతున్న ఎంపీడీఓ తిరుమలరావు

మందస: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందుతోందని ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, మందస ప్రాజెక్టు సీడీపీఓ కె.వసుంధరాదేవి అన్నారు. మందసలో శుక్రవారం జరిగిన పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్లు టి.జయలక్ష్మి, బి.మంగమ్మ, సీహెచ్‌వి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



వజ్రపుకొత్తూరు: గోవిందపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు గొల్లపల్లి లక్ష్మణరావును శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఘనంగా సన్మానించింది. హెచ్‌ఎం కె.హరిబాబు ఆధ్వర్యంలో జ్ఞాపిక అందజేసి సత్కరించారు. పీఈటీ ఎస్.నాగరాజు, సంఘం నేతలు పి.తవిటయ్య, పద్మలోచన రామారావు, రాంజీ, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బహుభాషా కోవిదుడు రోణంకి


రోణంకి అప్పలస్వామి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నిర్వాహకులు

టెక్కలి: బహుముఖ ప్రజ్ఞాశాలి, బహు భాషా కోవిదుడు ఆచార్య రోణంకి అప్పలస్వామి అని పలువురు వక్తలు కొనియాడారు. ఆచార్య రోణంకి జయంతి సందర్భంగా శుక్రవారం టెక్కలిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం, సాహితి సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోణంకి అప్పలస్వామి విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జి.వి.రెడ్డి మాష్టారు, బి.అయ్యబాబు, ఆర్.రామచంద్రరావు, డి.ఎ.స్టాలిన్, కె.కామేశ్వరరావు, ఎన్.భాస్కరరావు, హెచ్.నాగేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు, డి.వీరాస్వామి పాల్గొన్నారు.

చోరీలపై ఫిర్యాదు

కవిటి: పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో కీలకమైన కాపర్ కోర్‌లు చోరీకి గురైనట్టు కవిటి ట్రాన్స్ కో ఇంజనీర్ ఎం.నేతాజీ తెలిపారు. ఈ మేరకు కవిటి ఎస్‌ఐ కె.రామును కలిసి శుక్రవారం కేసు పెట్టామన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన టెక్కలి నేతలు






సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయనగరంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలను వాణి వివరించారు. 2024 ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం దిశగా సమన్వయంతో పనిచేయాలని సీఎం జగన్ చెప్పినట్లు వాణి పేర్కొన్నారు. ఆమెతో పాటు కుమార్తె డాక్టర్ దువ్వాడ హైందవి ఉన్నారు. –టెక్కలి

కోటబొమ్మాళి ఈఓపీఆర్‌డీగా రామారావు



కోటబొమ్మాళి: మండల ఈఓపీఆర్‌డీగా బొడ్డేపల్లి రామారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామారావు ప్రస్తుతం టెక్కలి పంచాయతీ ఈఓగా పనిచేస్తూ పదోన్నతిపై ఈఓపీఆర్‌డీగా బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ ఫణీంద్రకుమార్ రామారావుకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటరావు, ప్రశాంత్, కార్యదర్శులు ఎస్ఎస్ చైతన్య, కె.కృష్ణారావు, పి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో సంతోషం


నందిగాం: సుభద్రాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న దువ్వాడ వాణి

కవిటి : నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతి, అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. శుక్రవారం కవిటి మండలం పాతకొజ్జీరియాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్, యూత్ కన్వీనర్ వై.అశోక్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, మండల యూత్ కన్వీనర్ ఎన్ని అశోక్, సర్పంచ్ నీలు, పద్మనాభం, పిట్ట దేవేంద్రరెడ్డి, బడకల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం..

నందిగాం: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం చక్కని వేదికని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం సుభద్రాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాము అచ్చయ్య, దువ్వాడ హైందవి, వైస్ ఎంపీపీ సువ్వారి వసంతరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జద్యాడ జయరాం, కణితి నారాయణమూర్తి, తమిరె ఫల్గుణరావు, పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాసరావు, సైలాడ లావన్న, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


కవిటి: పాతకొజ్జీరియాలో పథకాల లబ్ధి వివరిస్తున్న సమన్వయకర్త సాయిరాజ్

జానపద కళాకారుడు మృతికి సంతాపం


నాగు మాస్టారు పార్థివదేహం వద్ద గ్రామస్తులు

పలాస: ఉబొడ్డపాడు గ్రామానికి చెందిన ఉత్తరాంధ్ర జానపద కళాకారుడు నాగు మాస్టారు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరిసర ప్రాంత ప్రజలు భారీగా తరలివచ్చి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక, విజయనగరం జిల్లా కళాకారులు, రేలారే జానకిరావు, రాష్ట్ర కళాకారుల సంఘం కుమార్ నాయక్, రాపాక ధనరాజు తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞలు


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం బాహుదానదిపై రూ.20 కోట్లతో కొత్త వంతెన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో శుక్రవారం వారు మాట్లాడుతూ బాహుదా నది వంతెన కూలిపోవడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తున్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లామని, దీనికి స్పందించి నాలుగు నెలల వ్యవధిలోనే కొత్తగా వంతెన నిర్మాణానికి ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత


నియామకపత్రం అందుకుంటున్న రాపాక చిన్నారావు తదితరులు

పలాస: జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షునిగా నియమితులైన పలాసకు చెందిన రాపాక చిన్నారావు యాదవ్‌కు నియామక పత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో పశుసంవర్ధక ఈడీ కార్యాలయంలో అందజేశారు. ఆయనతో పాటు డైరెక్టర్‌గా ఎన్నికైన బూర పాపారావు యాదవ్, పైసాకి అప్పలస్వామియాదవ్ సైతం ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పి.సూర్యం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా యాదవకుల నాయకులు వంజరాపు కసవయ్య, చిన్ని జోగారావు, గద్దిబోయిన కృష్ణ, గండబోయిన లక్ష్మణరావు, రేగాన తిరుపతిరావు, కోరాడ ధనరాజు, పాలిన కృష్ణారావు, కొల్లి తేజేశ్వరరావు, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు


ఇచ్ఛాపురం: ఖో-ఖో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

ఇచ్ఛాపురం: స్థానిక సురంగి రాజా క్రీడామైదానంలో నియోజకవర్గ స్థాయి పాఠశాల క్రీడా పోటీలు (స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్) ఎంపిక పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. అండర్-14, అండర్-17 విభాగాల్లో హెచ్‌ఎం ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలకు చెందిన 456 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 204 మంది ఎంపికయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త కె.పద్మనాభంరెడ్డి, నిర్వాహకులు వజీర్ అహ్మద్, కృష్ణపుడియా, కార్తిక్‌చౌదరి, ఎల్‌కే పండా తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: గోవిందపురం ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజికవర్గ స్థాయి అథ్లెటిక్స్ బాలికల అండర్-14, 17 సెలక్షన్స్‌ను జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పి.తవిటయ్య, ఇన్‌చార్జిలు పద్మలోచనం, ఎస్.రామారావు, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు: మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి


అవగాహన కల్పిస్తున్న జేసీఐ ప్రతినిధులు

మట్టి గణపతులనే పూజిద్దాం

ఇచ్ఛాపురం: మట్టి వినాయకుణ్ణే పూజిద్దామంటూ జేసీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్ఛాపురం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు స్వరూప్‌కుమార్, కార్యదర్శి షణ్ముఖరావు, జి.ఢిల్లేశ్వరరావు, ప్రవీణ్, సీనియర్ క్రీడాకారులు బత్తుల రామారావు, ఇచ్ఛాపురం వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నేపథ్యంలో శనివారం ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఈ ఎస్.వివేకానంద ఒక ప్రకటనలో తెలిపారు. కేటీ రోడ్డు, ఉదయపురం, శాశనాం, మొగిలిపాడు, సీతారాంనగర్, కాపువీధి, అన్నపూర్ణ ఆశ్రమం, గాంధీనగర్, డిగ్రీ కళాశాల రోడ్డు, తిలక్‌నగర్, న్యూకాలనీ, వివేకానందకాలనీ, సుభద్రానగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

జిల్లా స్కూల్ గేమ్స్ పోటీలకు ఈదుపురం విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: ఇటీవల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ పోటీల్లో ఈదుపురం పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం తమ్మయ్య తెలిపారు. శుక్ర వారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్య క్రమంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈ.విజయ్, బి.అకాశ్, టి.భరత్‌కుమార్, బి.నరేష్, డి.వెంకట్, ఈ.చరణ్‌లతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు బి.రవిని ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. బెల్లుపడ కాలనీ-2 తురకవీధి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వలంటీర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, వైఎస్సార్ సీపీ నేతలు ఎండీ షఫీ, కిరణ్‌బెహరా, సచివాలయం మండల కో-ఆర్డినేటర్ సందీప్ పాల్గొన్నారు.

గృహ సారథులకు బీమా


బీమా చేయిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: వైఎస్సార్ సీపీ గృహసారథులకు భరోసా కల్పిస్తూ పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో 20వ వార్డులో ప్రమాద బీమా నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బమ్మిడి సుధాకర్, కిరణ్ బేడి, కంచరాన పద్మ, కెల్లి దుర్యోధన, వలంటీర్ రవికుమార్, రాజ్యలక్ష్మి, లలితాకుమారి, బూత్ కన్వీనర్ గజ్జి బాలయ్యా, అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


రిజిస్ట్రేషన్ కార్డులు అందజేస్తున్న ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

టెక్కలి: అసంఘటిత కార్మికుల కోసం రూపకల్పన చేసిన చట్టాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు కోరారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ పథకాలు, చట్టాలపై శుక్రవారం స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, పి.ఆనంద్, పి.మధుబాబు, ఏపీఎల్ ఎల్లాజీరావు, ఏఎల్ఓ ఆర్.రాధాకుమారి, ఎస్ఐ రామకృష్ణ, సీఐటీయూ నాయకులు హెచ్.ఈశ్వరరావు, కె.ఎల్లయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు


ఇచ్ఛాపురం రూరల్: దివ్యాంగుడు ఉప్పాడ చిరంజీవికి పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ పుష్ప


వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరులో పింఛన్లు అందిస్తున్న పార్టీ నాయకులు


మందస: భేతాళపురంలో పింఛన్లు అందజేస్తున్న నాయకులు


కోటబొమ్మాళి: కొత్తపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు


సోంపేట: బారువలో పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద


కాశీబుగ్గ: కిష్టుపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న గండు మోహనరావు

పింఛన్ల పంపిణీ పండగలా సాగుతోంది. అర్హతే ప్రామాణికంగా మంజూరైన కొత్త పింఛన్లను లబ్ధిదారులకు వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పంపిణీ చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్తంగా...

నిరుపేదలకు సాయం



టెక్కలి: పట్టణానికి చెందిన గిరిజన బాలికల వసతి గృహం వార్డెన్ దేవాది సునీత దంపతులు పలువురు నిరుపేదలకు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. అభయం యువజన సేవా సంఘం సమక్షంలో మెట్టువీధికి చెందిన తెలుకుల కృష్ణవేణి, లచ్చన్నపేట కు చెందిన బోకర మాధవి, పోలవరం గ్రామానికి చెందిన బడబంద జ్యోతి, విక్రంపురం గ్రామానికి చెందిన కరిమెల్లి సూరమ్మ తదితర కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.2 వేలు చొప్పున నగదు సాయం చేశారు. కార్యక్రమంలో యువజన సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం



వజ్రపుకొత్తూరు రూరల్: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని జిల్లా ఎయిడ్స్ రిసోర్స్‌పర్సన్ హనుమంతు నాగభూషణరావు అన్నారు. నువ్వలరేవులో శుక్రవారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం, ఏపీ శాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సౌజన్యంతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ చక్రధర్, పంచాయతీ కార్యదర్శి ఆదిల్ షా, సూపర్‌వైజర్లు పి.సుధాకర్, చరణ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.